మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

తిరుపతిలో మేయర్ అభ్యర్థికి అవమానం

తిరుపతిలో వైయస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి వాసూ యాదవ్‌ను నామినేషన్ వేయనీయకుండా టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయని జగన్ ఆరోపించారు. ఆయన వెంట వెళ్లిన తిరుపతి ఎంపీ ఎం.గురుమూర్తిని కూడా అడ్డుకున్నారని, పోలీసుల సమక్షంలోనే నామినేషన్ పత్రాలను లాక్కునేందుకు ప్రయత్నించారని తెలిపారు. మధ్యాహ్నం మరోసారి ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదన్నారు. భద్రత కల్పించాలని ఎస్పీని కోరినా స్పందించలేదని విమర్శించారు. వాసూ యాదవ్ తన తల్లితో కలిసి వర్షంలో తడుస్తూ ఆందోళన చేసిన వీడియోను ప్రదర్శించారు. తన ప్రెస్‌మీట్ జరుగుతున్న సమయానికి తిరుపతిలో ఒక్క కార్పొరేటర్ అభ్యర్థి కూడా నామినేషన్ వేయలేదని, మేయర్ అభ్యర్థి మాత్రం తీవ్ర ప్రయత్నాల తర్వాత నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

నామినేషన్ దాఖలు చేయాలంటూ ఎస్పీకి వైయస్సార్ సీపీ అభ్యర్థుల వినతి



ఎంపీ గురుమూర్తి నుంచి నామినేషన్ పత్రాలను పోలీసుల సమక్షంలోనే లాక్కొన్న టీడీపీ రౌడీలు



Main Edition
18 Oct 2026 Page No. 2